భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
**BHARATIYA JANATA PARTY**
**Telangana**
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆:040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

**డా॥ కె. లక్ష్మన్**, *బిజెపి రాష్ట్ర అధ్యక్షులు*

**06.11.2018 నాడు హైదరాబాద్‌లో విడుదల చేసిన ప్రకటన**

# దీపావళి శుభాకాంక్షలు

దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు భారతీయ జనతా పార్టీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

పారదర్శక, సుపరిపాలనతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తీసుకొస్తున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతున్నాయి.

దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు చేస్తున్న కృషిని మనందరం బలపరచాలని కోరుతున్నాను. జాతి గౌరవాన్ని, దేశ ప్రతిష్టను ఖండంతరాలలో ఇనుమడింప చేస్తున్న శ్రీ నరేంద్ర మోడీ గారికి రాష్ట్ర ప్రజలు, దేశ విదేశాలలో ఉన్న తెలంగాణ ప్రజలు ఇతోధికంగా సహాయ సహకారాలు అందించాలి. దేశాభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని; రాబోయే కాలంలో ప్రజల మనస్సులలో నిత్య దీపావళి కావాలని కోరుకుంటున్నాను.

భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి ఆలోచన మేరకు ప్రతి పౌరుడు ఒక దీపం వెలిగించి ఈ దీపావళిని మన దేశ సరిహద్దులను కాపాడుతూ అమరులవుతున్న సైనికులకు అంకితమివ్వాలని కోరుతున్నాను.

ప్రజల కష్టాల చీకట్లు తొలగి అందరి జీవితాలలో సుఖసంతోషాలతో కూడిన దీపాల వెలుగు రావాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.

**కార్యాలయ కార్యదర్శి**